

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

కరీంనగర్

శుక్రవారం | నవంబర్ 17, 2023 | www.navatelangana.com



కొత్తపేట పెద్దవాగులో జేసీబీతో ఇసుక తవ్వకాలు

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

- దొంగ దందాకూ టెండర్లు..!
- వాగులో జేసీబీతో తవ్వకాలు
- ప్రభుత్వ ఆదాయానికి గండి

నవతెలంగాణ - రాయికల్



మండలంలో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతోంది. రెవిన్యూ, మైనింగ్, పోలీసు అధికారులు దృష్టి సారించకపోవడంతో అక్రమార్కులు ఇష్టారీతిన దందాను కొనసాగిస్తున్నారు. అధికారులకు ట్రాక్టర్ల చొప్పున నెల నెలా ముడుపులు అందుతున్నాయనే ఆరోపణలూ వినిపిస్తున్నాయి. అక్రమ వ్యాపారం మూడు టిప్పర్లు ఆరు ట్రాక్టర్లుగా సాగుతుండగా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. మండలంలోని ఇటిక్యాల, రామారావు పల్లె, కొత్తపేట్, మూటపెల్లి, పెద్దవాగుల నుంచి జేసీబీతో తవ్వకాలు చేస్తూ మరీ ఇసుకను తోడేస్తున్నారు. కొంతకాలంగా ప్రభుత్వ అనుమతితో ఇసుక రవాణా జరిగినా ప్రస్తుతం అక్రమంగా, అధికారులకు మామూళ్లు అందజేస్తూ తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నట్టు సమాచారం. ఇన్సూరెన్స్ పత్రాలు లేని వాహనాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేని మైనర్లతో రాత్రీ పగలు తేడా లేకుండా అడ్డగోలుగా ఇసుక రవాణా జరుపుతున్నారని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు.

2లో...

నిబద్ధతతో విధులు నిర్వహించాలి

కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి



మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి

నవతెలంగాణ - కరీంనగర్ : ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో వందశాతం ఓటింగ్ నమోదుకు బూత్‌స్థాయి అధికారులు వారికి కేటాయించిన విధులను నిబద్ధతతో నిర్వహించాలని కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో చొప్పదండి నియోజకవర్గ స్థాయి బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లు, రెవెన్యూ అధికారులతో ఓటర్ స్లిప్పుల పంపిణీపై జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి బీఎల్ఓ వారి పోలింగ్ బూత్‌లను సందర్శించి ఏర్పాట్లను సమీక్షించుకోవాలని, పోలింగ్‌కు ముందుగానే ప్రతి పోలింగ్ బూత్ వద్ద ఎన్నికల సంఘం జారీ చేసిన ఓటరు అవగాహన పోస్టర్లను అతికించాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద నెంబర్, బీఎల్ఓ పేరు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. బీఎల్ఓలకు పోలింగ్ బూత్ వారిగా అందించిన ఓటర్ స్లిప్పులను జాగ్రత్తగా ఓటరుకు అందించాలని, ప్రతి కుటుంబానికి ఒక ఓటరుకు సలహాలు, సూచనలను తెలిపే గైడ్ అందించి, ఆ ఇంటి నుంచి ఒక ఓటరు

▸ మిగతా 2లో...

స్వచ్ఛంద సంస్థలపై నేతల కన్ను



- విభిన్న వ్యూహరచనలతో రాజకీయ పార్టీలు
- ఓటర్లను ప్రభావితం అంశాలపై దృష్టి
- రాష్ట్రంలోనే ప్రత్యేక ఆకర్షణగా సిరిసిల్ల

ఎన్నికల సమరం క్రమంగా వేడెక్కుతోంది. అన్ని ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎవరనేది స్పష్టమై పోవడంతో సిరిసిల్ల నియోజకవర్గ ఎన్నికల కురుక్షేత్రంలో సరికొత్త సమీకరణలతో ఎత్తులకు పైఎత్తులతో ప్రధాన రాజకీయ పార్టీలు విభిన్న వ్యూహరచనలో నిమగ్నమయ్యాయి.

నవతెలంగాణ-సిరిసిల్ల

రాష్ట్రంలో ఆకర్షిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గం

సిరిసిల్ల నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ కుమారుడు రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తుండగా రాష్ట్రంలోనే ప్రత్యేక దృష్టి ఉంది. అంతేకాకుండా ప్రస్తుతం బీఆర్ఎస్ అభ్యర్థిగా కేటీఆర్ పోటీ చేస్తుండగా 2009లో ఇదే కేటీఆర్‌పై పోటీ చేసిన కేకే మహేందర్‌రెడ్డి 181ఓట్లు తక్కువ రావడంతో ఓటమిపాలయ్యాడు. దీంతో ఆయనే మళ్లీ ప్రస్తుతం కేటీఆర్‌పై పోటీ చేస్తున్నాడు. ముఖ్యంగా రాజకీయ పార్టీలకతీతంగా సామాజిక సేవలో విస్తృతస్థాయిలో సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థలు సిరిసిల్ల నియోజకవర్గంలో జిల్లా వ్యాప్తంగా 119ఉన్నాయి.

▸ మిగతా 2లో...

పటిష్ట ప్రణాళికతో ఎన్నికలు నిర్వహించాలి

ఎన్నికల పోలీస్ పరిశీలకురాలు వినిత సాహు



సమీక్షలో మాట్లాడుతున్న వినిత సాహూ

నవతెలంగాణ-సిరిసిల్ల : పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని జిల్లా ఎన్నికల పోలీస్ పరిశీలకురాలు వినిత సాహు అన్నారు. సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు మణిగండా సామి, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌లతో కలసి పోలింగ్ ముందు, పోలింగ్ రోజు, పోలింగ్ తర్వాత రోజు తీసుకోవాల్సిన చర్యలు ఈవీఎం స్ట్రాంగ్ రూమ్, ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్ల మీద సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల పోలీస్ పరిశీలకురాలు వినిత సాహు మాట్లాడుతూ ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు ప్రజల్లో ధైర్యం కలిగించాలని సూచించారు. నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ జిల్లా సరిహద్దులో 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండేలా ప్రణాళికతో 6 చెక్ పోస్ట్ లు,

▸ మిగతా 2లో...

నిబద్ధతతో విధులు నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)



మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి

సంతకం లేదా వేలిముద్రను తీసుకోవాలని తెలిపారు. ఓటర్లు పోలింగ్ రోజున వారికి ఇచ్చిన ఓటరు స్లిప్పులతో పాటు గుర్తించబడిన 12 రకాల ఫొటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి పోలింగ్ కేంద్రానికి తెచ్చుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఓటర్లు తక్కువగా ఉండే చోట ఉన్న బీఎల్ఓలు వారి పని పూర్తయిన తర్వాత ఓటర్లు ఎక్కువగా ఉన్నచోట సహాయాన్ని అందించాలని సూచించారు. ఓటరు స్లిప్పుల పంపిణీని రెండు నుంచి మూడు రోజులలో పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో కూలీ పనులకు వెళ్లే వారు ఇంటి వద్ద ఉండే సమయంలో వారికి స్లిప్పులను అందించేలా ప్రణాళికను రూపొందించుకకోవాలని అన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీకి సంబంధించిన నివేదికను ప్రతిరోజు అందించాలని తెలిపారు. బీఎల్ఓల పనితీరును సూపర్‌వైజర్లు, సూపర్ వైజర్ల పనితీరును రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించాలని, జిల్లా స్థాయిలో ఆకస్మిక తనిఖీలను కూడా చేస్తానని తెలిపారు. చొప్పదండి రిటర్నింగ్ అధికారి, ఏసీఎల్బీ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. ప్రతిరోజు కనీసం 400 మంది ఓటర్లకు స్లిప్పులను అందజేసేలా ప్రణాళికను రూపొందించుకోవాలని అన్నారు. ప్రతి బీఎల్ఓ సెక్టోరల్ అధికారులకు అందుబాటులో ఉండాలని తెలిపారు.

పటిష్ట ప్రణాళికతో ఎన్నికలు నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)



సమీక్షలో మాట్లాడుతున్న వినిత సాహూ

డైనమిక్ చెక్ పోస్ట్‌లు ఏర్పాటు చేసి జిల్లాలో విస్తత తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 75,43,595 నగదు సీజ్ చేశామన్నారు. 31కిలోల 780 గ్రాముల గంజాయిని పట్టుకున్నట్లు తెలిపారు. 1137 లీటర్ల లిక్కర్,15,20,370 రూపాయల విలువ గల చీరలు, బ్లౌస్, టవల్స్, టి షార్ట్స్ సీజ్ చేశామన్నారు. 77 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు ఉన్న గ్రామాల్లో ప్రణాళిక ప్రకారం రక్షణ చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఎక్సైజ్ సూపర్డెంట్ పంచాక్షరి, డిఎస్పీలు ఉదయ్‌రెడ్డి, నాగేంద్రచరి, రవికుమార్, సీఐలు ఉపేందర్, సదన్ కుమార్, శశిధర్‌రెడ్డి, కరుణాకర్, కష్ణకుమార్, కిరణ్‌కుమార్, అనిల్‌కుమార్, ఆర్ఐ యాదగిరి ఉన్నారు.

విద్యార్థుల రాజకీయ పార్టీ నాయకుల సమావేశం

నవతెలంగాణ-గోదావరిఖని:

విద్యార్థుల రాజకీయ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు యెచ్చు సునీల్, రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మెర మన్మోహన్, 60 మంది నిరుద్యోగ అభ్యర్థులు ఉస్మానియా యూనివర్సిటీ వద్ద గురువారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం వచ్చి 10 సంత్సరకాలంగా నిరుద్యోగ యువతకు ఉపాధి పట్ల ఎటువంటి చర్యలు తీసుకోలేదని, రాబోయే ప్రభుత్వం కూడా న్యాయం చేయలేదు అని, అందుకే నిరుద్యోగులకు అండగా నిలవాలి అనే బరిలో దిగామని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి కోసం పోరాడిన మన ప్రధాన భావజాలం నెరవేరలేదని, నిరుద్యోగుల, అన్నదాతల ఆత్మహత్యల నుంచి ప్రభుత్వం వారిని రక్షించేందుకు విఫలమైందని, ఆ తప్పు వీఆర్ఎస్ పార్టీ నాయత్వంలో జరగబోదని తమ్మెర మనోహర్ తెలిపారు.



కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

- దొంగ దందాకూ టెండర్లు..!
- వాగులో జేసీబీతో తవ్వకాలు
- ప్రభుత్వ ఆదాయానికి గండి



అక్రమ ఇసుక డంపు

నవతెలంగాణ - రాయికల్ :

మండలంలో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతోంది. రెవిన్యూ, మైనింగ్, పోలీసు అధికారులు దృష్టి సారించకపోవడంతో అక్రమార్కులు ఇష్టారీతిన దందాను కొనసాగిస్తున్నారు. అధికారులకు ట్రాక్టర్ల చొప్పున నెల నెలా ముడుపులు అందుతున్నాయనే ఆరోపణలూ వినిపిస్తున్నాయి. అక్రమ వ్యాపారం మూడు టిప్పర్లు ఆరు ట్రాక్టర్లుగా సాగుతుండగా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. మండలంలోని ఇటిక్యాల, రామారావు పల్లె, కొత్తపేట్, మూటపెల్లి, పెద్దవాగుల నుంచి జేసీబీతో తవ్వకాలు చేస్తూ మరీ ఇసుకను తోడేస్తున్నారు. కొంతకాలంగా ప్రభుత్వ అనుమతితో ఇసుక రవాణా జరిగినా ప్రస్తుతం అక్రమంగా, అధికారులకు మామూళ్లు అందజేస్తూ తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నట్టు సమాచారం. ఇన్సూరెన్స్ పత్రాలు లేని వాహనాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేని మైనర్లతో రాత్రీ పగలు తేడా లేకుండా అడ్డగోలుగా ఇసుక రవాణా జరుపుతున్నారని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు.

అక్రమ రవాణాకు టెండర్లు..?

అభివృద్ధి కమిటీల పేరుతో ఇసుక అక్రమ రవాణా జరిపేందుకు మండలంలోని ఇటిక్యాల గ్రామంలో కొందరు రూ.2లక్షల 35వేలకు, మూటపెల్లి గ్రామంలో రూ.6లక్షల 15వేలకు టెండర్ జరిపి ఇసుక అక్రమ రవాణాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నట్లు ఆయా గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

వాగులో జేసీబీతో తవ్వకాలు

కొత్తపేట శివారు పెద్దవాగు నుంచి ఏకంగా జేసీబీతో తవ్వకాలు చేస్తూ మరి పక్కనే ఉన్న మామిడి తోటల్లో ఇసుకను పెద్ద మొత్తంలో అక్రమ డంపు చేస్తున్నారు. ఇప్పటికైనా ఇసుక మాఫియాపై గట్టి నిఘా ఉంచకపోతే ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడే అవకాశం ఉందని, అధికారులు ఇప్పటికైనా మబ్బు నిద్రను వదిలేసి అక్రమ ఇసుక మాఫియాపై గట్టి నిఘా ఉంచి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

అక్రమ రవాణా చేస్తే వాహనాలు సీజ్.. : తహసీల్దార్

ఇసుక అక్రమ రవాణా విషయంపై తహసీల్దార్ అబ్దుల్ ఖయ్యూంను నవతెలంగాణ వివరణ కోరగా గతంలో రామారావు పల్లె గ్రామంలో అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నదన్న సమాచారంతో తనిఖీ కోసం వెళ్లగా ఇసుక మాఫియా ద్విచక్ర వాహనాలపై పారాలు పట్టుకుని వెంబడించారని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. గత రెండు నెలల కాలంలో ఏ ఒక్క ట్రాక్టర్‌కు ఇసుక తరలించేందుకు అనుమతులు ఇవ్వలేదని, నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా చేస్తే ఫైన్ విధించి ఆ ట్రాక్టర్లను సీజ్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకొని రవాణా శాఖ అధికారులకు సంబంధిత వాహనాలు అప్పచెబుతామన్నారు.

ఇసుక ట్రాక్టర్లను పట్టుకుంటున్నాం : ఎస్ఐ

ఇసుక అక్రమ రవాణా విషయంపై ఎస్సై అజయ్ కుమార్ గౌడ్‌ను వివరణ కోరగా రెవిన్యూ, మైనింగ్, అధికారుల సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాపై ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ అక్రమ రవాణా చేస్తున్న టాక్టర్లను పెట్టుకుంటున్నామని తెలిపారు.

స్వచ్ఛంద సంస్థలపై నేతల కన్ను

- విభిన్న వ్యూహరచనలతో రాజకీయ పార్టీలు
- ఓటర్లను ప్రభావితం అంశాలపై దృష్టి
- రాష్ట్రంలోనే ప్రత్యేక ఆకర్షణగా సిరిసిల్ల

నవతెలంగాణ-సిరిసిల్ల :

ఎన్నికల సమరం క్రమంగా వేడెక్కుతోంది. అన్ని ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎవరనేది స్పష్టమై పోవడంతో సిరిసిల్ల నియోజకవర్గ ఎన్నికల కురుక్షేత్రంలో సరికొత్త సమీకరణలతో ఎత్తులకు పైఎత్తులతో ప్రధాన రాజకీయ పార్టీలు విభిన్న వ్యూహరచనలో నిమగ్నమయ్యాయి.

రాష్ట్రంలో ఆకర్షిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గం

సిరిసిల్ల నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ కుమారుడు రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రాతినిథ్యం వహిస్తుండగా రాష్ట్రంలోనే ప్రత్యేక దృష్టి ఉంది. అంతేకాకుండా ప్రస్తుతం బీఆర్ఎస్ అభ్యర్థిగా కేటీఆర్ పోటీ చేస్తుండగా 2009లో ఇదే కేటీఆర్‌పై పోటీ చేసిన కేకే మహేందర్‌రెడ్డి 181ఓట్లు తక్కువ రావడంతో ఓటమిపాలయ్యాడు. దీంతో ఆయనే మళ్లీ ప్రస్తుతం కేటీఆర్‌పై పోటీ చేస్తున్నాడు. ముఖ్యంగా రాజకీయ పార్టీలకతీతంగా సామాజిక సేవలో విస్తృతస్థాయిలో సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థలు సిరిసిల్ల నియోజకవర్గంలో జిల్లా వ్యాప్తంగా 119ఉన్నాయి.

విద్యా, వైద్యం న్యాయం తదితర అంశాలను ప్రాతిపదికగా తీసుకొని జిల్లాలో తమ కార్యకలాపాలతో ప్రజల మన్ననలు అందుకుంటున్న స్వచ్ఛంద సంస్థలు అనేకంగా ఉన్నాయి. సేవాభావంతో స్థాపించిన ఈ స్వచ్ఛంద సంస్థలు రాజకీయ పార్టీలకు దూరంగా సేవలందిస్తూ ఆదరణ పొందుతున్నాయి. ఆ సంస్థల వైపు కూడా పార్టీల అభ్యర్థుల దృష్టి పడినట్లు కనిపిస్తున్నది. మూడు జాతీయ పార్టీల అభ్యర్థులు ఆ పార్టీల నాయకుల్లో తమ వ్యూహంలో భాగంగా స్వచ్ఛంద సంస్థపైకి దృష్టి సారించారు. ఒకరికి తెలియకుండా మరొకరు ఆయా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను తమ వైపునకు దింపుకోవడానికి తీవ్రస్థాయిలో ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది.

ఓటర్లను ప్రభావితం చేసే ఆలోచనలో..

స్వచ్ఛంద సంస్థలతో కలిసి ఓటర్లను ప్రభావితం చేసే ఆలోచనలో రాజకీయ పార్టీల నేతలు ఉన్నట్లు సమాచారం. ఓటర్లను ప్రభావితం చేసే అంశాలపై నిశిత దృష్టి సారించిన ఆయా పార్టీల నేతల దృష్టి తాజాగా స్వచ్ఛంద సంస్థల పైకి మళ్లడంతో స్వచ్ఛంద సంస్థల వ్యవస్థాపకులు, నిర్వాహకులు సైతం అప్రమత్తమైనట్టు తెలుస్తోంది. ప్రజా బాహుల్యంలో అత్యంత ప్రజాదారణ ఉత్తమ సేవలతో ముందుకు సాగుతున్న ప్రముఖ స్వచ్ఛంద సంస్థలు ఓటర్లను ప్రభావితం చేయగలవు అనే ఆలోచనలో వీటి మద్దతు కోసం అంతర్గత ప్రయత్నాలు సాగిస్తున్నట్లు రాజకీయ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తుంది.

నవతెలంగాణ 3
నవ్యత తెలుగు దినపత్రిక
కరీంనగర్
శుక్రవారం | నవంబర్ 17, 2023 | www.navatelangana.com

అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ

మానకొండూర్ కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ



పార్టీలోకి ఆహ్వానిస్తున్న కవ్వంపల్లి

నవతెలంగాణ - తిమ్మాపూర్

మండలంలోని వచ్చునూర్, రేణికుంట, గొల్లపల్లి, నేదునూర్, లక్ష్మీదేవిపల్లి, జూగుండ్ల గ్రామాలలో మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ జరగాలన్నా, ఉద్యోగాల భర్తీ జరగాలన్నా కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. మహిళలకు ప్రతీ నెలా రూ.2500, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు, కౌలు రైతులకు ప్రతీ ఏటా ఎకరాకు రూ.15వేలు, రైతు కూలీలకు రూ.12వేలు, చేయూత పథకం ద్వారా నెలకు రూ.4000 పెన్షన్ అందిస్తామని చెప్పారు. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, నాయకులు గంకిడి లక్ష్మారెడ్డి, సురేందర్‌రావు, శ్రీగిరి రంగారావు, గోగూరి నర్సింహారెడ్డి, బుడిగె కొండయ్య, పోలు రాము, మామిడి అనిల్, గవ్వ రాజేందర్‌రెడ్డి, గోపు మల్లారెడ్డి, ఎస్ఎల్‌గౌడ్, మామిడి నరేందర్‌రెడ్డి, రాజు పాల్గొన్నారు.

జమ్మికుంటలో రూ.500 దొంగ నోట్ల చలామణి..

నవతెలంగాణ - జమ్మికుంట



జమ్మికుంట పట్టణంలో 500 రూపాయల దొంగనోట్ల చలామణి జరుగుతుందని బాధితులు లబోదిబోమని తలలు పట్టుకుంటున్నారు. దొంగ నోట్లు మిగతా ఒరిజినల్ 500 రూపాయలతో కలిపి ఇవ్వడం వల్ల గుర్తించలేకపోతున్నామని.. ఆ డబ్బులను తిరిగి వేరే వారికి ఇచ్చే సమయంలో తెలుస్తుందని బాధితులు వాపోతున్నారు. దొంగ నోటు ఒరిజినల్ నోటుకంటే పలుచగా వెడల్పు తక్కువగా ఉందని, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాకు బదులు మనోరంజన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అని ఉందని బాధితులు తెలిపారు. నోటు కింద నంబర్ కు బదులు అన్ని జీరోలు ఉన్నాయి. ఎన్నికల సమయం కావడంతో పట్టణంలో జరిగే క్రయవిక్రయాలలో ఈ దొంగ నోట్ల ముఠా ఇదే అదునుగా భావించి దొంగ నోట్ల చలామణి చేస్తున్నారని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి. దొంగనోట్లు చలామణిపై పోలీసులు నిఘా పెట్టాలని పట్టణవాసులు కోరుతున్నారు.

నేటి సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి

నవతెలంగాణ - జమ్మికుంట



జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే ప్రజా ఆశీర్వాద సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కానున్న నేపథ్యంలో హుజురాబాద్ నియోజకవర్గం 5 మండలాల నుండి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పార్టీ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, మాజీమంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి అన్నారు. గురువారం ఆయన సభ ఏర్పాట్లను పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ తక్కళపల్లి రాజేశ్వరరావు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, పార్టీ అర్బన్ అధ్యక్షుడు టంగుటూరి రాజ్‌కుమార్, ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి'

నవతెలంగాణ - సైదాపూర్

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ హుస్నాబాద్ అభ్యర్థి వొడితల సతీష్‌కుమార్ అన్నారు. మండలంలోని అమ్మనగుర్తి, గుండ్లపల్లె, బొమ్మకల్, గొడిశాల, నల్లరామయ్యపల్లె, గుజ్జులపల్లి, ఎల్లంపల్లి గ్రామాల్లో గురువారం ఆయన ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఇనుగాల పెద్దిరెడ్డి, దరువు ఎల్లన్న, సోమారపు రాజయ్య, ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, కొండ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా రవికుమార్‌గౌడ్

నవతెలంగాణ - గన్నేరువరం



మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి రవికుమార్‌గౌడ్ యూత్ కాంగ్రెస్ మానకొండూరు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా నియామకం అయ్యారు. నియామకపత్రాన్ని డిసిసి అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ అందజేశారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - తిమ్మాపూర్



మండలంలోని కొత్తపెల్లి గ్రామానికి చెందిన లోకిని లక్ష్మీ కుమార్తె లోకిని చామంతి అనారోగ్యంతో మృతిచెందగా కుటుంబాన్ని బీఆర్ఎస్ మహిళా గ్రామ శాఖ అధ్యక్షురాలు గోదరి మాధవిరవి పరామర్శించారు. అనంతరం బియ్యం అందజేశారు. నాయకులు నోముల వెంకటస్వామి, బూడిద వినోద్ కుమార్, శీలం లక్ష్మి, పులవేణి స్వరూప, గోదరి లావణ్య, ఆసోదలక్ష్మి, నోముల కనుకమ్మ, బందెల స్వరూప పాల్గొన్నారు.

కొప్పులకు ఘన స్వాగతం

నవతెలంగాణ - ధర్మపురి :



కొప్పులకు బతుకమ్మలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

ధర్మపురి నియోజకవర్గ మండల పరిధిలోని పెద్ద నక్కలపేటలో బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎన్నికల ప్రచారం లో భాగంగా ప్రజాఆశీర్వాద యాత్రకు గ్రామ ప్రజలు మహిళలు బతుకమ్మలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలో పలు కాలనీలలో కాలినడకన వెళ్లి ప్రజలను కలుస్తూ ఓట్లను అభ్యర్థించారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతుబంధు, దళిత బంధు, వద్ధాప్య, వితంతు పింఛన్లు ఎన్నో సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. సందర్భంగా గ్రామానికి చెందిన 50 మంది మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కొప్పుల కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, జడ్పీటీసీ బత్తిని అరుణ, మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్, గ్రామ సర్పంచ్ మొగిలి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

సీఐ ఇంద్రసేనారెడ్డి

నవతెలంగాణ - గన్నేరువరం



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ ఇంద్రసేనారెడ్డి

రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును ఎలాంటి ఒత్తిడిలు లేకుండా స్వేచ్ఛగా వినియోగించుకోవాలని తిమ్మాపూర్ సీఐ ఇంద్రసేనారెడ్డి అన్నారు. బుధవారం రాత్రి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం నుండి వివేకానంద విగ్రహం వరకు, గుండ్లపల్లి, మైలారం గ్రామాలలో ప్రత్యేక బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. డబ్బు, మద్యం పంపిణీ చేసినట్లయితే పోలీస్ శాఖకు సమాచారం అందజేయాలని కోరారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే, ఇతరులను కించపరిచే విధంగా పోస్టులు పెడితే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో ఎస్సై చందా నరసింహారావు, ఏఎస్ఐ లక్ష్మీనారాయణ, కానిస్టేబుల్ సతీష్, కిషన్, రవి పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ - హుజూరాబాద్ : హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంటలో ఈ నెల 17న నిర్వహించే బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పార్టీ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ కోరారు. గురువారం వారు హుజూరాబాద్‌లో విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు వర్ధినేని రవీందర్రావు, పంజాల కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్‌దే

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేడిపల్లి సత్యం

నవతెలంగాణ - గంగాధర



ఓట్లు అభ్యర్థిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం

ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ దేనని ఆ పార్టీ చొప్పదండి అభ్యర్థి మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం వెంకటాయపల్లి, కాచిరెడ్డి పల్లి, కొండాయపల్లి గ్రామాల్లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ప్రచార సభల్లో సత్యం మాట్లాడారు. అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్ నిలిచాడని ఆరోపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, పుల్కం నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మంత్రి గంగుల ప్రచారం



నవతెలంగాణ - కరీంనగర్ రూరల్

సమైక్య పాలనలో నల్లబడ్డ తెలంగాణ ముఖం స్వరాష్ట్రంలో తెల్ల ముఖం అయ్యిందని, పచ్చని తెలంగాణను దోచుకునేందుకు మళ్లీ ఆంధ్రావారు వస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లి, బహదూర్ ఖాన్ పేటలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బండి సంజయ్ ఎంపీగా గెలిచిన తర్వాత ఎప్పుడైనా కనిపించాడా... మన కష్టాలు పట్టించుకున్నాడా అని అడిగారు. విలువైన ఓటు వృథా చేయొద్దని.. తనను ఆశీర్వదించాలని కోరారు.

కాంగ్రెస్ అభ్యర్థి పురమల్ల శ్రీనివాస్ ప్రచారం



నవతెలంగాణ - కొత్తపల్లి

కరీంనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలని ఆ పార్టీ అభ్యర్థి పురమల్ల శ్రీనివాస్ అన్నారు. గురువారం టీఆర్సీ నగర్, మల్కాపూర్, లక్ష్మీనగర్, బద్దిపల్లి, ఇందిరమ్మపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కొత్తపల్లి మండల అధ్యక్షుడు పంజల స్వామి గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ - రామడుగు

మండలంలోని దేశరాజుపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకే ఓటేసి సుంకె రవిశంకర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వంచ మహేందర్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఎల్కపెల్లి లచ్చయ్య, పెగడ శ్రీనివాస్, దొబ్బల మధు, గజ్జెల నర్సయ్య, ఆకుల జగన్, బొల్లం రమేష్, నిమ్మనవేణి సురేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
4
జగిత్యాల
శుక్రవారం | నవంబర్ 17, 2023 | www.navatelangana.com

నన్ను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్

నవ తెలంగాణ-సారంగాపూర్

కారు గుర్తుపై ఓటేసి జగిత్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను మరొక్కసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్ ఓటర్లను అభ్యర్థించారు. గురువారం బీర్పూర్ మండలంలోని నరసింహులపల్లి, కందెనకుంట, చర్లపల్లి, రంగసాగర్,మంగేల, కమ్మునూర్, గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం ఇప్పటివరకు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ రేపు అధికారంలోకి వచ్చాక చేపట్టే సంక్షేమ పథకాలను వివరిస్తూ ఆయన ప్రచారం కొనసాగించారు. సేవ చేసేందుకు వచ్చిన నన్ను మరొక్కసారి ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ఒక్క కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. ఈసందర్భంగా కండ్లపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు దోసారపు మహేష్, గణేష్‌తోపాటు 12 మంది గ్రామ సర్పంచ్ రవి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా డాక్టర్ సంజయ్ కుమార్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ మంత్రి గొడిసెల రాజేశం గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్, బీర్పూర్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నారపాక రమేష్, నాయకులు ముప్పాల రామచందర్‌రావు, కొలుముల రమణ ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న సంజయ్ కుమార్

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కోరుట్లసీఐ



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీఐ

నవతెలంగాణ-కథలాపూర్: కథలాపూర్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని సిరికొండ కథలాపూర్ చింతకుంట తండ్రియల, తక్కలపల్లి, గ్రామాల్లోని పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై కిరణ్ కుమార్‌లు గురువారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సరఫరాతోపాటు, ఓటింగ్ కోసం వచ్చే వృద్ధులకు ర్యాంప్ సౌకర్యాలు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-రాయికల్

మండలంలోని ఇటిక్యాల గ్రామంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.సంజయ్ కుమార్‌కు మద్దతుగా ఆయన సతీమణి రాధికతో పాటు జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, ఎంపీపీ సంధ్యారాణి, జెడ్పీటీసీ సభ్యురాలు అశ్విని, మండల అధ్యక్షుడు కోల శ్రీనివాస్ ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు.



ప్రచారం చేస్తున్న నాయకులు

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-రాయికల్:

మండలంలోని అల్లిపూర్, శ్రీరామ్ నగర్, సింగరావుపేట గ్రామాల పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో అల్లిపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సహకార అధికారి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి ఉపేందర్ రావు, రైతులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారి

రవిశంకర్‌ను గెలిపించాలని జడ్పీటీసీ ప్రచారం

నవతెలంగాణ - కొడిమ్యాల

మండలంలోని మండలంలోని నరసింహులపల్లి గ్రామంలో చొప్పదండి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సుంకె రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ పునుగోటి ప్రశాంతి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రవిశంకర్‌ను మరోసారి భారీ మెజారిటీతో గెలిపిస్తే మన గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని అన్నారు.



ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ ప్రశాంతి

సార్ జర ఈ బోర్డు సరిచేయరు...

నవతెలంగాణ-రాయికల్

పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బోర్డు కింది భాగంలో విరిగిపోవడంతో ముందుకు ఏటవాలుగా వంగిపోయింది. ఎప్పుడు కింద పడిపోతుందో అన్నట్లు ఉండటంతో కార్యాలయానికి వచ్చిపోయే ప్రజలు బోర్డు సరి చేస్తే బాగుంటుందని కోరుతున్నారు.



స్లాగ్ ముందుకు వంగిన బోర్డు

బీఆర్ఎస్ పార్టీకే మా మద్దతు

- గౌడ కులస్తుల తీర్మానం..

నవ తెలంగాణ-కథలాపూర్: మండలంలోని బొమ్మెన గ్రామంలోని గౌడ సంఘం భారతీయ రాష్ట్ర సమితి పార్టీకి మద్దతు ప్రకటిస్తున్నట్లు తీర్మానం చేశారు. చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతు ఇచ్చి గెలిపించుకుంటామని అన్నారు. మాజీ మార్క్‌ఫెడ్ చైర్మన్ లోకబాపురెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ అనూప్‌రావు అధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు.

కాంగ్రెస్ వస్తే ప్రజలకు కరెంటు కష్టాలు

- స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ-మల్లాపూర్:

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజలకు తిరిగి మళ్లీ కరెంటు కష్టాలు వస్తాయని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. గురువారం మండలంలోని ముత్యంపేట గ్రామం నుంచి బైక్ ర్యాలీగా మండల కేంద్రం వరకు బీఆర్ఎస్ కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ తరపున రోడ్ షో చేపట్టారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండే డాక్టర్ సంజయ్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత, ఎంపీపీ సరోజన, జడ్పీటీసీ శ్రీనివాస్ పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న కవిత

ఓటు హక్కు వినియోగం నైతిక బాధ్యత

- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

నవతెలంగాణ-జగిత్యాల టౌన్: ఓటు హక్కు వినియోగం నైతిక బాధ్యతగా భావించి ప్రతిఒక్కరూ ఓటు వేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్‌యాస్మిన్ బాషా అన్నారు. గురువారం రోజున ఐడీఓసీ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, నామినేషన్ వేసిన అభ్యర్థులకు ఎన్నికల పరిశీలకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఓటరు విధిగా ఓటు వేయాలని, నైతిక బాధ్యతను గుర్తుంచు కోవాలని అన్నారు. ఎన్నికల ప్రచారం కోసం అవసరమైన మైక్, వాహనం వినియోగాలకు అనుమతుల కొరకు సువిధ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అభ్యర్థులకు హ్యాండ్ బుక్, ఖర్చులకు సంబంధించిన బుక్కులు ఇవ్వడం జరుగుతుందని, వ్యయాలకు సంబంధించిన రికార్డులను మూడు సార్లు తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల లోపు ప్రచార కార్యక్రమాలు నిర్వహించకూడదని, గుంపులు గుంపులుగా ఉండకూడదని తెలిపారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు అభ్యర్థి క్రిమినల్ కేసులకు సంబంధం చిన వివరాలు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో నిర్ణీత గడువులోగా మూడుసార్లు ప్రచురించాలనిఅన్నారు. ఈ సమావేశంలో కోరుట్ల నియోజక వర్గం సాధారణ పరిశీలకులు రాజీవ్ రంజన్ మీనా, జగిత్యాల, ధర్మపురి నియోజక వర్గాల సాధారణ పరిశీలకులు హెచ్. బసవ రాజేంద్ర, కోరుట్ల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో ఎస్.రాజేశ్వర్, వివిధ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

నవతెలంగాణ-మెట్‌పల్లి: మెట్‌పల్లి పట్టణంలోని వెంకట్రావ్‌పేట బ్రూక్లైన్ స్కూల్ వెనుక ప్రదేశంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పోలీసులు దాడి చేశారు.ఈ దాడిలో ముగ్గురు పేకాటరాయుళ్లను పట్టుకున్నారు. మరో నలుగురు పారిపోవడం జరిగిందని పోలీసులు తెలిపారు. పేకాట ఆడుతున్న ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

వాహన తనిఖీల్లో నగదు పట్టివేత



వాహన తనిఖీల్లో పాల్గొన్న పోలీసులు

నవతెలంగాణ -మెట్‌పల్లి: మెట్‌పల్లి పట్టణంలోని వెంకట్రావుపేట శివారులో గురువారం సాయంత్రం పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా వ్యక్తి నుంచి లక్ష యాభై వేల రూపాయలను స్వాధీనపరచుకొని ఎన్నికల గ్రీవెన్స్ కమిటీ జగిత్యాల వారికి అప్పగించినట్లు సీఐ లక్ష్మీనారాయణ తెలిపారు. వాహనాల తనిఖీల్లో ఎస్ఐ చిరంజీవి, పోలీసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడే రైతులకు ఇబ్బందులు

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ ఇబ్రహీంపట్నం:

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే రైతులు ఇబ్బందుల పాలయ్యారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కి మద్దతుగా నిర్వహించిన రోడ్‌షోలో గురువారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. రోడ్‌షోలో కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులు ఎంతో ఇబ్బందులు ఎదుర్కున్నారని బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతుల గోస గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ 24 గంటల ఉచిత కరెంట్ అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌ని ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత, ఎంపీపీ జాజాల భీమేశ్వరి జగన్ రావు, జడ్పీటీసీ కంతం భారతి రమేష్, స్థానిక సర్పంచ్ లత సత్యనారాయణ, పాల్గొన్నారు.

సత్య సాయి ట్రస్టు ద్వారా సహాయం

నవతెలంగాణ-మేడిపల్లి

మేడిపల్లి మండలంలోని కల్వకోట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం అయిన కట్కూరి చిన్నగంగు-నర్సయ్య కుమార్తె కట్కూరి భవాని వివాహానికై సత్యసాయి ట్రస్ట్-జగిత్యాల వారు పుస్తె, మట్టెలు, పెళ్లి బట్టలు, 25 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్వకోట సర్పంచ్ ఆదె లక్ష్మీ, మాజీ సర్పంచ్ ఆదె లక్ష్మీరాజం, సత్య సాయి ట్రస్ట్ సభ్యులు, వార్డ్ మెంబర్ జమున, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

టెంట్ హౌస్ యూనియన్ అధ్యక్షుడిగా అరుణ్ గౌడ్

నవతెలంగాణ -మెట్‌పల్లి

మెట్‌పల్లి పట్టణంలోని నరేందర్‌రెడ్డి పంక్షన్ హాల్లో నిర్వ హించిన మెట్‌పల్లి టెంట్ హౌజ్ యూనియన్ నూతన కార్యవర్గ ఎన్నికల్లో అధ్యక్షుడిగా కోటగిరి అరుణ్‌గౌడ్‌ను యూనియన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా గంగుల సత్యం, ఉపాధ్యక్షుడిగా సుంకేట విజయ్,ప్రధాన కార్యదర్శిగా దినేష్‌లను సంఘ సభ్యులు ఎన్నుకున్నారు.



అరుణ్‌ను సన్మానిస్తున్న సంఘ సభ్యులు

నూతన నియామకం

నవతెలంగాణ -ఎండపల్లి

మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు స్థానిక ఎంపీటీసీ గాజుల మల్లేశం, మండల బీసీసెల్ కో-ఆర్డినేటర్ మెరుగు జానీ, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని రాజారాంపల్లి నూతన గ్రామశాఖ బీఆర్ఎస్ యూత్ కన్వీనర్‌గా దేవి నరేష్, గ్రామ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండల శ్రీనివాస్‌ను నియమించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు రెండ్ల కృష్ణ, నేరెళ్ల మల్లేశం, సంఘ రమేష్, తదితరులు పాల్గొన్నారు.



దేవి నరేష్

రామగుండం అభివృద్ధి చెందాలంటే మరో అవకాశం ఇవ్వండి

▸ రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం ప్రాంతం అభివృద్ధి చెందాలంటే మరో అవకాశం ఇచ్చి నన్ను గెలిపించాలని రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ అన్నారు. రామగుండం కార్పొరేషన్ 45,46వ డివిజన్ కాకతీయ నగర్, ఎన్టీఆర్ నగర్, ద్వారకా నగర్‌లో ఆయన ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు. మండల అధ్యక్షుడు తుమ్మల చంద్రశేఖర్ గౌడ్, కమల్ గౌడ్, బలికొండ రాకేష్, రేగుల కుమార్, లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు ఈ ఎన్టీఆర్ నగర్, కాకతీయ నగర్ ఏ విధంగా ఉండేదో మీ అందరికి తెలుసునని, నేను అధికారంలో ఉన్నప్పుడు ఇక్కడ ప్రతి గల్లీ గల్లీకి సీసీ రోడ్లు, వీధి దీపాలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వేసి ఈ కాలనీని సుందరంగా తీర్చిదిద్దానని, 24 గంటలు మంచి నీటి సౌకర్యం కల్పించానని, నేను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, నాకు వజ్రం గుర్తు వచ్చిందని, గతంలో నన్ను ఎలా గెలిపించారో ఇప్పుడు కూడా మీరు తిరిగి అసెంబ్లీకి పంపించాలని కోరారు. కార్యక్రమంలో సోమారపు అరుణ్ లావణ్య, మాజీ మేయర్ రాజమణి, కుసుమ, మాజీ కార్పొరేటర్లు పిడుగు కృష్ణ కోదాటి ప్రవీణ్, వడ్లూరి రవి, రవి నాయక్, కిషన్ రావు, వీరన్న, పత్తి సంజీవ్, సుభాష్, నారాయణరెడ్డి, బిక్షపతి, చంద్రశేఖర్ గౌడ్,తదితరులున్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ

సీఎం కేసీఆర్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను రూపొందించి పకడ్బందీగా అమలు చేస్తూ ప్రజాధారణ చూరగొన్నారని రామగుండం శాసనస భ్యులు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. గురువారం స్థానిక తిలక్‌నగర్‌లోని విశ్వం కమ్యూనిటీహాల్లో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ వైండింగ్ వర్క్స్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. రామగుండం నియోజకవర్గంను కోట్లాది రూపాయలతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాననిఅన్నారు. వైండింగ్ అసోసియేషన్ కార్మికులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. 55 ఏళ్ల కాంగ్రెస్ పరిపాలన మూలంగానే ప్రజలకు కష్టాలు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా కార్మికుల కోసం ఇన్సూరెన్స్, ఇళ్ల పట్టాలు, అసోసియేషన్‌కు ప్రత్యేక భవనానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అభివృద్ధి చూసి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాడూరి కృష్ణమూర్తి, కుమార్, కమలాకర్, పిట్టల కొమురయ్య, తిరుపతి, శంకరమూర్తి, తౌటం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తాటికల్లు బాగుందే..



ప్రచారంలో భాగంగా తాటికల్లు తాగుతున్న పుట్ట మధు

నవతెలంగాణ-మంథని
తాటికల్లు బాగుందని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ కితాబిచ్చారు. అసెంబ్లీ ఎన్ని కల ప్రచారంలో భాగంగా పాలకుర్తి మండలంలో ప్రచారం చేపట్టిన ఆయన కన్నాల గ్రామంలో గౌడ కులస్తుల విజ్ఞప్తి మేరకు కాసేపు సేద తీరి తాటి కల్లు సేవించారు. రాష్ట్రంలోని గౌడకుల వృత్తిని కాపాడుకునే విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం,సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేశారని, తాటి, ఈత కల్లు సేవించడం ఆరోగ్యానికి ఎంతో మంచిదనే సందేశం ఇస్తూ నీరా హబ్‌లను సైతం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే కులవృత్తులకు ప్రోత్సహం లభిస్తోందని ఆయన అన్నారు. మంథని నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకే ఓటు వేయాలన్నారు.

ఎమ్మెల్యే చందర్‌తో తమకు న్యాయం

ఆర్ఎఫ్‌సీఎల్ బాధితుల వెల్లడి

నవతెలంగాణ-గోదావరిఖని:



చందర్‌ను సన్మానిస్తున్న బాధితులు

రామగుండం శాసనసభ్యుడు కోరుకంటి చందర్ ద్వారానే తమకు న్యాయం జరిగిందని, ఎమ్మెల్యే కృషితోనే తమ డబ్బులు తిరిగి వచ్చాయని ఆర్ఎఫ్‌సీఎల్ బాధితులు అన్నా రు. గురువారం ఎమ్మెల్యే చంద ర్‌ను కార్మికులు కలిసి మద్దతు తెలిపారు. ఎమ్మెల్యే కృషితోనే ఆర్ఎఫ్‌సీఎల్‌లో మోసపోయిన వారికి కాంట్రాక్టర్ల వద్ద నుంచి న్యాయం జరిగిందని, ఎమ్మెల్యే గెలుపు కోసం పని చేస్తామని చెప్పారు.

గ్రామపంచాయతీ కార్మికులపై దాడులను అరికట్టాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి, ఎరవెల్లి ముత్యంరావు



మాట్లాడుతున్న ఎర్రబెల్లి ముత్యంరావు

తెలంగాణ-ధర్మారం
మండలంలోని గ్రామ కొత్తూరు గ్రామపంచాయతీ కార్మికుడు కూనమల్ల అశోక్‌పై దాడి చేసిన ఇరువురు గ్రామస్థులపై అధికారులు చర్యలు తీసుకోవాలని కార్మికులకు సీఐటీయూ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి అన్నారు.మండల గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం సమావేశం గురువారం స్థానిక మాల సంఘం భవనం ఆవరణలో నిర్వహించగా ఈ సమావేశానికి సీఐటీయూ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు ముఖ్యఅతిథిగా మాట్లాడారు. మండలంలోని కొత్తూరు గ్రామపంచాయతీ కార్మికుడు కూనమల్ల అశోక్‌పై గ్రామస్థులు ఇద్దరు అకారణంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ఉన్న పంచాయతీ కార్మికులకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు దాడులను, దౌర్జన్యాల నుంచి కార్మికులకు రక్షణ కల్పించడానికి అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు పునరావృతం అయితే జిల్లావ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు ఆకుల రాజయ్య, మల్లేష్, వాలుక, శ్రీనివాస్, బి, మల్లయ్య,రాజయ్య రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



నవతెలంగాణ-జూలపల్లి
ఎన్నికల నిర్వహణలో భా గంగా జూలపల్లి, పెద్దా పూర్ గ్రామాలలో జూలపల్లి ఎస్సై వెంక టకృష్ణ వాహనాలను తనిఖీ చేశారు. మద్యం డబ్బు రవాణాను అరికట్టేందుకు ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పోలీసులు ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన గుజ్జేటి వెంకన్న



నవ తెలంగాణ -సుల్తానాబాద్ రూరల్
మండలంలోని ఐతరాజుపల్లి సర్పంచ్ గుజ్జేటి దేవమ్మ గుజ్జేటి వెంకన్న పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ఉపాధ్యక్షుడు చింతకుంట విజయ రమణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి విజయ రమణారావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. మండలంలోని రెబల్‌దేవ్‌పల్లి గ్రామానికి చెందిన ఆకులనందయ్య,లక్ష్మణ్, సంపత్, రాజయ్య,చంద్రయ్య, దాసరి గట్టయ్య, సూర్య, పోచాలు, రాములు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

నవతెలంగాణ-మంథని
మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామ సర్పంచ్ చేన్నవేన సదానందం, లక్కేపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ దోబ్బల రమేష్, మేదరవైన అశోక్, రెబ్బల మల్లయ్యలు బీఆర్ఎస్ పార్టీ నుంచి ఏఐసీసీ సెక్రెటరీ, ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

కాంగ్రెస్ నుంచి సోమారపునకు 100 మంది మద్దతు

నవతెలంగాణ-గోదావరిఖని:
కాంగ్రెస్ నుంచి రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణకు మద్దతుగా 100 మంది ఆయన పక్షంలో చేరారు. ఈ సందర్భంగా స్థానిక గౌతమ్ నగర్ సోమారపు సత్యనారాయణ గృహంలో పాలకుర్తి మండలం, బసంత్ నగర్‌కి చెందిన అశోక్, అంకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారు చేరగా, వారికి సత్యనారాయణ కండువా కప్పి స్వాగతం పలికారు. సోమారపు సత్యనారాయణ గెలుపు కొరకు అందరం కలిసి కట్టుగా పనిచేస్తా మని, వారి వజ్రం గుర్తును ప్రతి గడపగడపకు తీసుకువెళ్లి, గెలుపుకై అహర్నిశలు కృషి చేస్తామని, భారీ మెజార్టీతో గెలిపించు కుంటామని అన్నారు. అందరికీ అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజా సేవ చేసిన నాయకుడిని తిరిగి గెలిపించుకుంటామని తెలిపారు. కేవలం టూరిస్ట్ లాగా వచ్చే వాళ్లకు, అవినీతి పరులకు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్తామని, సుపరి పాలన అందాలంటే, రామగుండం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే, సోమారపు సత్యనారాయణని భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, వారి అనుచరులు తదితరులున్నారు.



కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న సోమారపు సత్యనారాయణ

సజావుగా పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మరియు అధికారులు

నవతెలంగాణ - పెద్దపల్లి : జిల్లాలో జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్‌సింగ్ రానా, పెద్దపల్లి, మంథని అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్రీధరన్, పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల వ్యయ పరిశీలకులు ఆశీష్ యాదవ్ , మంథని, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు సునీల్ శ్రీవాత్సవ్, పోలీస్ పరిశీలకులు, రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరిలతో కలిసి సంబంధిత అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్, మాట్లాడుతూ, జిల్లాలో పెద్దపల్లి, మంథని, రామగుండం మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 837 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటిలో 130 పోలింగ్ కేంద్రాలు భూపాలపల్లి జిల్లా పరిధిలోని 5 మండలాలలో ఉన్నాయని, ప్రతి పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, విద్యుత్తు, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ సందర్భంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై తదుపరి చర్యలు తీసుకునేందుకు వీలుగా కంట్రోల్ రూమ్, అవసరమైన అకౌంటింగ్ బృందాలు, స్టాటిక్ సర్వేలెన్సు, వీడియో సర్వేలెన్సు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేశామని అన్నారు. రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రానా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని, ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్స్ బృందాలు మరింత విస్తృతంగా విధులు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ, సాధారణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా తనిఖీ ప్రక్రియ చేపట్టాలని, జీపీఎస్ కెమెరాలు, సీసీ కెమెరాలు 24 గంటలు పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీసీపీ ఎం.చేతన, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రామగుండం,మంథని, పెద్దపల్లి రిటర్నింగ్ అధికారులు, అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్, ఏసీపీలు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన సదస్సు



అవగాహన కల్పిస్తున్న కళాబృందం

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్: రామగుండం నియోజకవర్గ పరిధిలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ (ఆర్‌ఓ) అరుణశ్రీ ఆదేశాల మేరకు స్వీప్ నోడల్ అధికారి స్వరూప రాణి ఆధ్వర్యంలో ఓటరు అవగాహన సదస్సును మెప్మా సీవో స్వప్న నిర్వహించారు. రామగుండం నియోజకవర్గం పరిధిలో చైతన్య రథంతో కళాజాతర బందం కళాకారులచే మురుమూర్,అంతర్గాం జంక్షన్, అంతర్గాం విలేజ్,ప్రాంతాల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వ హించారు. ఓటు ప్రాధాన్యత గురించి కళాకారులు గేయ,ఆట, పాటలతో ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలోజూనియర్ అసిస్టెంట్లు, మున్సిపల్ సిబ్బంది, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

టీఎల్పీ నేతల అత్యవసర సమావేశం



మాట్లాడుతున్న టిఎల్‌పి అభ్యర్థి గొర్రె రమేష్

నవతెలంగాణ -గోదావరిఖని: తెలంగాణ లేబర్ పార్టీ అత్యవసర సమావేశం పార్టీ రామగుండం అభ్యర్థి గొర్రె రమేష్ స్వగృహం స్థానిక పద్మావతి కాలనీలో జరిగింది. కార్యక్రమానికి కార్పొరేషన్‌లోని 50 డివిజన్‌లనుంచి, అంతర్గాం, పాలకుర్తి మండలాల నుంచి ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గొర్రె రమేష్ మాట్లాడుతూ తెలంగాణ లేబర్ పార్టీకి టెలివిజన్ గుర్తు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా కేటాయించిందని, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు టెలివిజన్ గుర్తును ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల ద్వారా పత్రికల ద్వారా టెలివిజన్ గుర్తును ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. సమావేశంలో నాయకులు గొర్రె అఖిల్ వర్మ రాములు, రాజమల్లయ్య గట్టయ్య, అరకోటి పద్మ తదితరులున్నారు.

48వ డివిజన్‌లలో గడప గడపకు ప్రచారం

నవతెలంగాణ-గోదావరిఖని: రామగుండం కార్పొరేషన్ 48వ డివిజన్‌లో కార్పొరేటర్ పొన్నం విద్య లక్ష్మణ్ గౌడ్ గడపగడపకు బీఆర్ఎస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ మూడోసారి సీఎం అవ్వడం ఖాయమని, కోరుకంటి చందర్ రెండోసారి ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని అన్నారు.

గోడ గడియారాల వ్యాను పట్టివేత



గోడ గడియారాలు వ్యాన్ పట్టుకున్న ఎన్నికల అధికారులు

నవతెలంగాణ-మంథని :

పెద్దపల్లి జిల్లా మంథని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు సమీపంలో తెల్లవారుజామున ఓటర్లకు ఇవ్వడానికి సిద్ధం చేసిన ఓ అభ్యర్థి ఫోటో గల గోడ గడియారాల లారీ లోడ్‌ను మంథని ఎఫ్ఎస్‌జీ టీమ్ పట్టుకున్నారు. మంథని రిటర్నింగ్ అధికారి సిబ్బందితో కలిసి గడియారాల లారీ మంథని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

మంత్రి కేటీఆర్ రోడ్ షోను విజయవంతం చేయండి

రామగుండం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని: 18న గోదావరిఖనిలో జరుగనున్న మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షోను విజయవంతం చేయాలని రామగుండం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలను కోరారు. స్థానిక చౌరస్తా సమీపంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పట్టణ ప్రగతి పథకం కింద రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం అనేక నిధులు కేటాయించారని, టీయూఎఫ్ఐడీసీ కింద ఇటీవలనే 100కోట్ల నిధులు కేటాయించారన్నారు. గత పాలకులు ఇక్కడి బొగ్గు, నీళ్ళు, విద్యుత్, తదితర వనరులు ఇతర ప్రాంతాలకు తరలించి అక్కడ పరిశ్రమలు స్థాపించారేగాని, ఇక్కడి నిరుద్యోగ యువతను పట్టించుకోలేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో మంత్రి కేటీఆర్ సహకారంతో ఈ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నామన్నారు. తనను భారీ మెజార్టీతో మళ్ళీ గెలిపిస్తే రామగుండం నియోజకవర్గాన్ని దత్తత తీసుకొని మరింత అభివృద్ధి చేస్తానని కేటీఆర్ మాట ఇచ్చారన్నారు. మున్సిపల్ కార్యాలయం టీ జంక్షన్ నుంచి చౌరస్తా వరకు కొనసాగే రోడ్ షోకు బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక రావు, నాయకులు మాదాసు రామ్మూర్తి, స్వామి, నడిపెల్లి మురళీధర్ రావు, పర్లపల్లి రవి, చిప్ప రాజేశం తదితరులు పాల్గొన్నారు.

విజయ రమణారావును నమ్మే పరిస్థితి లేదు

బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-ఓదెల: కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతకుంట విజయరమణారావు ప్రజలు నమ్మే పరిస్థితి లేదని గుంపుల బీఆర్ఎస్ నాయకులు అన్నారు. విలేకరుల సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా విజయరమణారావు ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ దాసరి మనోహర్ రెడ్డిపై అసత్యపు ఆరోపణలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. ప్రజలందరూ సంక్షేమ పథకాలు అందిస్తున్న బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని ఎన్ని కల్లబొల్లి మాటలు చెప్పిన విజయ రమణారావును నమ్మే పరిస్థితి లేదన్నారు.

శ్రీ చైతన్య హైస్కూల్‌లో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం



ప్రారంభిస్తున్న ట్రాఫిక్ సీఐ

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్: ఎన్టీపీసీ టౌన్ షిప్‌లోని శ్రీ చైతన్య హైస్కూల్‌లో ట్రాఫిక్ అవగాహన, రోడ్డు భద్రతలో భాగంగా స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం గురువారం నిర్వహి ంచారు. ముఖ్య అతిథిగా రామగుండం ట్రాఫిక్ సీఐ తంగెళ్ల ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్, అభయ యాప్, క్యూఆర్ కోడ్‌పైన అవగాహన కల్పించారు. పాఠశాల డీన్ తేజేశ్వర్ రావు మాట్లాడుతూ చైతన్య స్కూల్ విద్యార్థులకు విద్యతో పాటుగా విలువలు కూడా నేర్పించడానికి ప్రతీ నెల ఒక థీమ్‌తో పిల్లల్లో విలువలు పెంచడం కొరకు స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

మంథని మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా సురేష్



ఎరుకల సురేష్

నవతెలంగాణ - మంథని : తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్, ఏఐసీసీ సెక్రటరీ ,ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని మండలం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా సూరయ్యపల్లి గ్రామానికి చెందిన ఎరుకల సురేష్‌ను నియమించారు. ఈ నియామక పత్రాన్ని మంథని మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్ అందజేశారు.తన నియామకానికి సహకరించిన దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దుద్దిళ్ల శ్రీను బాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నూకల బాణయ్య, ఆర్ల నాగరాజులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శశి భూషణ్ కాచే, పెరవేణి లింగయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి బండ కిషోర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు బర్ల శీను,యూత్ కాంగ్రెస్ నాయకులు చంద్రు విజయ్, బూడిద శంకర్, మంథని కర్ణకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బస్ స్టాండ్స్, రైల్వే స్టేషన్లలలో తనిఖీలు



తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్: రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల దష్ట్యా, ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికలు జరిగేందుకు ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని బస్ స్టాండ్స్, రైల్వే స్టేషన్స్, లాడ్జిలను, వాహనాలను ఆకస్మికంగా తనిఖీలు చేపట్టినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించి అక్రమ రవాణాకు పాల్పడిన, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నియమాలు అతిక్రమించిన ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నవతెలంగాణ
రాజన్న సిరిసిల్ల
శుక్రవారం | నవంబర్ 17, 2023 | www.navatelangana.com

క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు తనిఖీ

నవతెలంగాణ-కొనరావుపేట: కొనరావుపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్, డిఎస్పీ, సీఐలతో కలసి తనిఖీ చేశారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు అయిన సుద్దాల, నిజామాబాద్, బావుసాయి పేట, నిమ్మపల్లి, కోనరావుపేట్, మలక్‌పెట్ తనిఖీ చేశారు. ఎన్ని కల కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవన్నారు. అనంతరం మండల పరిధిలో బీఎస్ఎఫ్ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్నారు. ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచరి, సీఐ కిరణ్‌కుమార్, ఎస్ఐ అంజనేయులు ఉన్నారు.



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ

పిల్లల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

నవ తెలంగాణ సిరిసిల్ల రూరల్: పిల్లలలో ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలని జిల్లా విద్యాధికారి రమేష్‌కుమార్ అన్నారు. సాంఘిక శాస్త్ర ఫోరం సిరిసిల్ల ఆధ్వర్యంలో ఉపన్యాస పోటీలు గురువారం జడ్పీహెచ్ఎస్ గీతానగర్, సిరిసిల్లలో గాంధీ గ్లోబల్, ప్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్, తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో 'జాతీయ ప్రకృతి వైద్య దినోత్సవం' సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మానవ జీవన విధానంలో ప్రకృతి పాత్ర అనే అంశంపై జిల్లా స్థాయిలో ఉపన్యాస పోటీలు నిర్వహించారన్నారు. అనంతరం పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్ పద్మజ, జిల్లా సోషల్‌ఫోరం ప్రధాన కార్యదర్శి కొమ్మెర రాజ్‌కుమార్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డీఈవో

గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసుల దాడి

నవతెలంగాణ-ముస్తాబాద్: మండలంలోని నామాపూర్‌తండా, గోపాల్‌పల్లె, ఇందిరమ్మ కాలనీల్లో ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎంపీఆర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సిబ్బంది గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 80 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయగా 4 లీటర్ల నాటుసారా, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. భూక్య లక్షణ్ తండ్రిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ టాస్కోర్స్ యస్సై శైలజ, సిబ్బంది శంకర్, సుమన్, రాఖేష్, రాజు , మల్లేశ్, కిషోర్, దివ్య మరియు లలిత పాల్గొన్నారు.



బెల్ల పానకంను పాబోస్తున్న పోలీసులు

మొక్కలు పెంచుదాం.. ఆరోగ్యాన్ని కాపాడుకుందాం..

- సామాజిక కార్యకర్త దుంపెన రమేష్

నవతెలంగాణ-ఎల్లారెడ్డిపేట: మొక్కలు పెంచుదాం ఆరోగ్యం పంచుదామని సామాజిక కార్యకర్త దుంపెన రమేష్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన దుంపెన రమేష్ గురువారం మొక్కలను పంపిణీ చేశారు. వివిధ రకాల 430 మొక్కలను పంపిణీ చేశారు. 12 సంవత్సరాల నుంచి మొక్కలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



మొక్కలు పంపిణీ చేస్తున్న రమేష్

ఎక్సైజ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ- ఎల్లారెడ్డిపేట

ఈ నెల 30 తేదిన జరగనున్న అసెంబ్లీ జనరల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎక్సైజ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ డివిజన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఎ. విజయ్ భాస్కర్‌రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ యస్.పంచాక్షరీ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ కార్యాలయాన్ని గురువారం సందర్శించారు. ఇతర రాష్ట్రాల వాహనాలు క్షుణ్ణంగా తనిఖీ చేసి ఇతర రాష్ట్రాల మద్యం, నిషేదిత గంజాయి రాకుండా అరికట్టాలని ఆదేశించారు. వారి వెంట ఈయస్‌యస్ పంచాక్షరీ, సిబ్బంది పాల్గొన్నారు.



మద్యం షాపును తనిఖీ చేస్తున్న డిప్యూటీ కమిషనర్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన

నవతెలంగాణ-గంభీరావుపేట: మండల కేంద్రంలోని ముస్తఫానగర్ గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులను క్షేత్రస్థాయిలోని పంటలను గురువారం సందర్శించారు. స్థానిక రైతు అక్బర్ వినూత్నంగా సాగు చేస్తున్న లెమన్ గ్రాస్ ప్రాసెసింగ్ యూనిట్‌ను సందర్శించారు. లెమన్ గ్రాస్ తోట పెంపకం, ఆయిల్ తయారు చేసే విధానం, మార్కెటింగ్ చేయు విధానాన్ని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీ పిట్ల దాసు, వృక్షశాస్త్ర అధ్యాపకులు శ్రీమతి బి. శ్రీవల్లి, జంతు శాస్త్ర అధ్యాపకులు కే.వి.బిక్షమయ్య కృష్ణ ప్రసాద్, ఉమారాణి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



ఆయిల్ తయారీ గూర్చి తెలుసుకుంటున్న విద్యార్థులు

ఘనంగా బాలల దినోత్సవం



బాలల దినోత్సవంలో పాల్గొన్న శబరి విద్యానికేతన్ పాఠశాల

నవతెలంగాణ-సిరిసిల్లరూరల్: పట్టణంలోని పలు పాఠ శాలలో గురువారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. విద్యార్థిని విద్యార్థులు ప్రత్యేక వేషధారణలో ఆకర్షించారు. స్థానిక శబరి విద్యానికేతన్ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా జరి గాయి. విద్యార్థులు ఒక్క రోజు ఉపాధ్యాయులుగా పాఠాలు చెప్పారు. ఈ కార్యక్రమాలు ప్రిన్సిపాల్ యేల్లే శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-వేములవాడరూరల్

వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో గురువారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు కూతురు నిహారిక ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా స్థానిక సర్పంచ్ కటకం మల్లేశంతో కలిసి ప్రచారం చేశారు.



ప్రచారం నిర్వహిస్తున్న చల్మెడ నిహారిక

నవతెలంగాణ వేములవాడ: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావుకు కోనరావుపేట మండలంలోని ఆయా గ్రామాల మాజీ సర్పంచులు మద్దతు తెలిపారు. మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-బోయినిపల్లి: మండలంలో కోరేం గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అమిత్‌కుమార్ గడపగడపకు ప్రచారం నిర్వహించారు. కొదురుపాక గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జోగిని పల్లి రవీందర్ రావు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రచారాన్ని నిర్వహించారు.

నవతెలంగాణ-గంభీరావుపేట: పనిచేసే వారికే పట్టం కట్టండని స్థానిక జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ-లక్ష్మణ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని గోరంటాల గ్రామంలో బీఆర్ఎస్ నేతలతో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.

నవతెలంగాణ-సిరిసిల్ల రూరల్: సిరిసిల్ల పాత బస్టాండ్ లో గురువారం బిఆర్ఎస్ యూత్ విభాగం ప్రచారంలో భాగంగా కేసీఆర్ అభివృద్ధిపై ప్రయాణికులకి వివరంగా తెలియజేశారు. బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు మనోజ్ కుమార్, మెట్టరాజు మునీర్, వరుణ్, షాద, సాయి, పవన్, నందు, ఏడ్ల నరేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇన్‌చార్జిలతో వినోద్‌కుమార్ సమీక్ష

నవతెలంగాణ-సిరిసిల్ల: సిరిసిల్ల నియోజకవర్గంలోని వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట మండలాల పోలింగ్ బూత్ స్థాయి బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జిలతో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ సమావేశమయ్యారు. సిరిసిల్ల అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ వ్యూహాలపై వినోద్‌కుమార్ పలు సూచనలు చేశారు. విధివిధానాలు తెలిపారు. మంత్రి కేటీఆర్‌ను గతం కన్నా భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బోయినపల్లి వినోద్‌కుమార్

నవతెలంగాణ-వీర్నపల్లి: ప్రతి కార్యకర్త కేటీఆర్‌కు భారీ మెజారిటీతో గెలిపించడానికి కృషి చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో గురువారం అగయ్య పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దినకర్, ఏఎంసీ వైస్ చైర్మన్ తులసిరామ్, బీఆర్ఎస్ మండల మహిళ అధ్యక్షురాలు కళా ఉన్నారు.

గల్ఫ్‌లో అనంతపల్లివాసి మృతి

నవతెలంగాణ-చందుర్తి: మండలంలోని అనంతపల్లి గ్రామానికి చెందిన బుర్ర గంగాధర్(44) గల్ఫ్‌లో గురువారం మృతిచెందాడు. మూడు సంవత్సరాల కిందట ఉపాధి నిమిత్తం కువైట్ వెళ్ళాడు. గత ఆరు నెలల కిందట స్వగ్రామానికి వచ్చి వెళ్ళాడు. అక్కడ పెట్రోల్ బంక్ లో పని చేస్తుండగా గురువారం గుండెపోటు వచ్చి మృతిచెందాడు. స్నేహితులు ఫోన్ ద్వారా కుటుంబసభ్యులకు తెలిపారు. మృతుడికి భార్య లక్ష్మి కొడుకు, కూతురు ఉన్నారు.



గంగాధర్ (ఫైల్)

యువత ఊర్లో కాదు.. ఉద్యోగంలో ఉండాలి..

నవతెలంగాణ కొనరావుపేట: యువత ఊర్లో కాదు ఉద్యోగంలో ఉండాలని బహుజన సమాజ్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోలి మోహన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని సుద్దాల, పల్లిమక్త, నాగారం, రామన్నపేట, కొలనూరు గ్రామాల్లో పర్యటించారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-ఇల్లంతకుంట: మండల కేంద్రములోని సంతలో గురువారం కాంగ్రెస్ నాయకుడు కంకటి ప్రభాకర్ , బట్టి చంద్ర మౌళి కాంగ్రెస్ అభ్యర్థి కవ్వం పెల్లి సత్యనారాయణకు ఓటు వేయాలని మహిళా కాళ్ళు పట్టుకొని వేడుకున్నారు. కేసీఆర్ ప్రభుత్వానికి ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని కోరారు. మండలంలోని వెంకట్రావ్‌పల్లె సర్పంచ్ మంద సుశీల- లింగం బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. మానకొండూర్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ సమక్షంలో ఎంపీపీ వుట్కూరి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.



వేములవాడలో మాట్లాడుతున్న ఆది శ్రీనివాస్

నవతెలంగాణ- వేములవాడ: బార్ అసోసియేషన్ సభ్యులు గురువారం కాంగ్రెస్‌లో చేరడం శుభసూచికమని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణానికి చెందిన పలువురు బార్ అసోసియేషన్ సభ్యులు మాజీ అధ్యక్షులు పిట్టల మనోహర్, అవధూత రజనీకాంత్, నరాల శ్రీనివాస్, పుప్పాల భాను కృష్ణ, కర్ల శ్రీకాంత్, జెట్టి శేఖర్, దాసరి శ్రీనివాస్, గుండవేని రవీందర్, కోయాల్కర్ శశి, పూర్ణం శెట్టి నాగరాజు, కద్దుల తిరుపతి, సుంకరనేని వంశీకృష్ణ, శ్యామ ప్రశాంత, మొగిలి సుజాత, పిట్టల వెంకటేష్, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. చందుర్తి మండలానికి చెందిన సీనియర్ నాయకులు మేకల పరుశురాం ఆధ్వర్యంలో ఆది శ్రీని వాస్ అత్యధిక భారీ మెజార్టీతో గెలవాలని రాజన్న ఆలయానికి కోడెమొక్కులు చెల్లించారు.

మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-బోయినిపల్లి

బోయినిపల్లి మండలంలోని విలసాగర్ మాజీ సర్పంచ్ జోగు రవీందర్ గురువారం చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వన్నెల రమణ రెడ్డి ఉన్నారు.

నవతెలంగాణ-వీర్నపల్లి: మండల కేంద్రం తోపాటు గ్రామాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్, మహిళ అధ్యక్షురాలు జోగుల మంజుల కాంతయ్య అధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు హరిలాల్ నాయక్, మండల నాయకులు తిరుపతి ఉన్నారు.

గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు

నవతెలంగాణ-కోనరావుపేట

గర్భిణులు ఆరోగ్యంగా ఉండడానికి న్యూట్రిషన్ కిట్లను అంద జేశామని మండల వైద్యాధికారి వేణుమాధవ్ అన్నారు. గురువారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 15 మంది గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రషీద్, సరోజన,సరోజ,సుష్మ ఆశవర్కర్లు పాల్గొన్నారు.



గర్భిణీలకు న్యూట్రిషన్ కిడ్స్ అందజేస్తున్న డాక్టర్

పోలీసుల ఫ్లాగ్ మార్చ్

నవతెలంగాణ-వీర్నపల్లి

వీర్నపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రంగంపేట, కంచర్ల, వన్ పల్లి, గర్జన పల్లి గ్రామాల్లో బీఎస్ఎఫ్ బలగాలు , జిల్లా పోలీసు సిబ్బందితో జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు ఎస్ఐ నవత ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికలు ఇబ్బందులు లేకుండా నిర్వహించడమే లక్ష్యమని ఎస్ఐ అన్నారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో ఎస్ఐ నవత, పోలీస్ సిబ్బంది, బీఎస్ ఎఫ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న బీఎస్ఎఫ్ బలగాలు

ధర్మబద్ధంగా ఉంటా.. ఎమ్మెల్యేగా గెలిపించండి

నవతెలంగాణ-ఎల్లారెడ్డిపేట: నీతి నిజాయితీగా ధర్మబద్ధంగా పనిచేస్తానని స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి ద్యాప దేవయ్య అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం విలేకరుల సమావేశంలో దేవయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఏవైతే హామీలు ఇచ్చి మర్చిపోయారో అవన్నీ నేరవేర్చడానికి తను ముందుంటానని తెలిపారు. తన గుర్తు పిల్లలగ్రోవి అన్నారు. ఈ సమావేశంలో నవీన్ రాజు, బాల్‌రెడ్డి, రవిలు పాల్గొన్నారు.

చెక్‌పోస్ట్ వద్ద సీపీ తనిఖీ



మాట్లాడుతున్న పోలీస్ కమిషనర్

నవతెలంగాణ - కరీంనగర్ క్రైం

చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని వెలిచాల క్రాస్ రోడ్ వద్ద స్టాటిక్ సర్వేలెన్స్ టీం చెక్ పోస్ట్‌ను కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న సిబ్బంది, బీఎస్ఎఫ్ పోలీసులకి పలు సూచనలు చేశారు. వాహన తనిఖీల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. పోలీస్ వాహనాలతో సహా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన వాహనాలను సైతం తనిఖీ చేయాలన్నారు. సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తప్పవన్నారు. అక్రమ తరలింపులను గుర్తించినట్లయితే వాటిని సీజ్ చేసే సమయంలో వీడియోగ్రఫీ చేయించాలని తెలిపారు.

రోడ్డుపై పడ్డ గ్రానైట్ బండ

తప్పిన పెను ప్రమాదం..



రోడ్డు పక్కన పడిన గ్రానైట్

నవతెలంగాణ - సైదాపూర్

లారీలో తరలిస్తున్న గ్రానైట్ బండ రోడ్డుపై పడింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. మండలంలోని ఘనపూర్ గ్రామ శివారులోని గ్రానైట్ క్వారీ నుంచి పెద్ద బండను తరలిస్తున్న క్రమంలో మండల కేంద్రానికి రాగానే ఒక్కసారిగా రోడ్డు పక్కన పడింది. దీంతో వాహనదారులు, స్థానికులు భయాందోళనకు గురయ్యారు. క్వారీనుంచి లారీలు వేగంగా వెళ్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

జిల్లాస్థాయిలో విద్యార్థిని ప్రతిభ



బహుమతి ప్రదానం చేస్తున్న డీఈఓ జనార్ధన్‌రావు

నవతెలంగాణ - సైదాపూర్

జిల్లా స్థాయి ప్రతిభా పోటీలలో మండల కేంద్రంలోని వేన్నేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని జోడు అంజలి ప్రతిభ చాటిందని ప్రధానోపాధ్యాయుడు దేవేందర్‌రెడ్డి తెలిపారు. 'మానవ జీవితంపై ప్రకృతి ప్రభావం' అనే అంశంపై సాంఘిక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో బుధవారం మండల స్థాయిలో నిర్వహించిన ఉపన్యాస పోటీలలో ప్రథమ స్థానంలో ప్రతిభ చాటగా గురువారం జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయిలో ఉపన్యాస పోటీలు నిర్వహించారు. జిల్లా స్థాయిలో రెండవ స్థానం నిలిచింది. కార్యక్రమంలో డీఈఓ జనార్ధన్‌రావు చేతుల మీదుగా ప్రశంసా పత్రం, బహుమతి, నగదు పారితోషికం, మెమొంటో అందజేశారు. విద్యార్థినిని ఉపాధ్యాయులు అభినందించారు.

ఓటుహక్కు వందశాతం సద్వినియోగం చేసుకోవాలి

కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి



మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి

నవతెలంగాణ - కరీంనగర్

భారత రాజ్యాంగం ద్వారా కల్పించబడిన ఓటుహక్కును థర్డ్ జెండర్లు నూరుశాతం సద్వినియోగం చేసుకోవాలని కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి అన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఓటు హక్కుపై స్థానిక స్వశక్తి కళాశాలలో థర్డ్ జెండర్‌లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. భారత పౌరులైన ప్రతి ఒక్కరు తమకు నచ్చిన వారిని ఎన్నుకునేందుకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్నికల సంఘం ఓటుహక్కును కల్పించిందన్నారు. జిల్లాలో అర్హులైన 56మంది థర్డ్ జెండర్లు ఓటు హక్కు కల్పించినట్టు చెప్పారు. ఓటుహక్కు ఉన్న వారు నూటికి నూరుశాతం ఓటు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వరంగల్ మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించిన కాలంలో థర్డ్ జెండర్ల సంఘాలతో నర్సరీల నిర్వహణ, పార్కుల



నిర్వహణ లాంటి అనేక కార్యక్రమాలతో పాటు ఎన్నో అవగాహన కార్యక్రమాలను నిర్వహించి విజయవంతం చేసినట్టు గుర్తు చేసుకున్నారు. ట్రాన్స్‌జెండర్లపై చిన్నచూపు ఉండకూడదని, మొహమాటం, సంకోచ పడకుండా మనల్ని మనం గుర్తించుకోవాలని, ఓటు ఎంత ప్రధానమో మీ గుర్తింపును గౌరవించుకుని అదే విధంగా చెప్పుకునే హక్కును కలిగి ఉండాలని తెలిపారు. జిల్లాలోని ఓటు హక్కు ఉన్న 56 మంది థర్డ్ జెండర్లు వంద శాతం వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా మిగిలిన వారికి మీరు ఆదర్శంగా నిలిచి ఓటుహక్కును సంపూర్ణంగా వినియోగించుకున్న జిల్లాగా కరీంనగర్‌కు పేరు తీసుకరావాలని పిలుపునిచ్చారు. ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. థర్డ్ జెండర్లు తక్కువగా ఉన్న చోట స్వయం సహాయక సంఘాల స్థాపనలకు ఇబ్బందులు ఎదురైతే మెప్మా ద్వారా సంఘాలను బలోపేతం చేసుకోనేలా చర్యలు తీసుకోవాలని డీఆర్డీఓను ఆదేశించారు. ఆధార్, ఆహార భద్రత కార్డు ఏ విధంగా ఉన్నాయో అదే విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటరు గుర్తింపు ఎపిక్ కార్డులు కలిగి ఉండాలని తెలిపారు. చివరగా ఓటు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డీడబ్లూఓ సరస్వతి, డీఆర్డీఓ శ్రీలత, సఖీ కేంద్రం నిర్వాహకురాలు లక్ష్మీ, పీడీ, మైత్రి, ఏఎస్జీఓ విజయలక్ష్మి, ఇతర అధికారులు, ట్రాన్స్ జెండర్లు తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలి

కరీంనగర్ రూరల్ ఏసీపీ కరుణాకర్‌రావు



నవతెలంగాణ- మానకొండూర్

సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటును వినియోగించుకోవాలని, అనుకూల వాతావరణం నెలకొల్పడంలో రాజీ పడబోమని కరీంనగర్ రూరల్ ఏసీపీ కరుణాకర్‌రావు అన్నారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని మానకొండూర్ మండల కేంద్రంలో గురువారం జెండా ఊపి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ కరుణాకర్ మాట్లాడుతూ.. దాదాపు 80 మంది పోలీసులతో కొత్తపల్లిలో 3 కి.మీ మేర ఈ కవాతు నిర్వహించామన్నారు. ఈ కవాతులో కేంద్ర సాయుధ బలగాలతో పాటు జిల్లా పోలీసులు, స్థానిక పోలీస్ అధికారులు, స్పెషల్ యాక్షన్ టీమ్స్ పాల్గొన్నాయన్నారు. ఎన్నికల భద్రత ఏర్పాట్లలో భాగంగా కేంద్ర సాయుధ బలగాలు జిల్లాకు కేటాయించారన్నారు. ఎన్నికల కోడ్ ముగిసే వరకు కేంద్ర సాయుధ బలగాలు జిల్లా అధికారులతో కలిసి పని చేస్తాయన్నారు. ప్రజల్లో ఎన్నికల నియమావళి, ఉల్లంఘనలపై అవగాహన, 100 డయల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సి-విజిల్ ఆప్ లపై అవగాహన కల్పించామన్నారు. ఫ్లాగ్ మార్చ్ యొక్క ముఖ్య ఉద్దేశం, ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా భద్రతా భావాన్ని కల్పించడమే కాకుండా చట్టాన్ని, ఎన్నికల నియమాలని ఉల్లంఘించే పొలిటికల్ ట్రబుల్ మాంగర్స్, గత ఎన్నికల నేరస్తులను, రౌడీ షీటర్స్‌ని పిలిపించి ప్రజల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి హెచ్చరించామన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్ బలగాల అసిస్టెంట్ కమాండర్ సంజయ్ కుమార్ ఝా, మురగవేల్, ఇన్‌స్పెక్టర్ విపిన్ సింగ్, అభినయ సింగ్, మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్, తిమ్మాపూర్ సీఐ ఇంద్రసేనారెడ్డి, కరీంనగర్ రూరల్ సీఐ ప్రదీప్, చొప్పదండి సీఐ రవీందర్, ఎస్ఐలు ప్రమోద్‌రెడ్డి, శ్రీకాంత్, జవాన్లు, పోలీసులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు తకాంపెల్లి అరవింద్

నవతెలంగాణ - కరీంనగర్

ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయాలని, మెనూ పాటించని వార్డెన్‌లపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్ అన్నారు. గురువారం నగరంలోని జిల్లా కార్యాలయంలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నగర ముఖ్య నాయకుల సమావేశం నగర అధ్యక్షుడు తిప్పరపు రోహిత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ ఎస్సీ, ఎస్టీ, బీసీ, ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయాలన్నారు. చలి తీవ్రత పెరుగుతున్నందున విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, వారికి దుప్పట్లు పంపిణీ చేయాలని కోరారు. దోమలు హాస్టల్లో విపరీతంగా పెరిగిపోతున్నాయని, దోమ తెరలు ఏర్పాటు చేయాలని అన్నారు. స్కావెంజర్లు సరిగ్గా రాకపోవడం మూత్రశాలలు పరిశుభ్రంగా లేకపోవడం వల్ల విద్యార్థులు అనారోగ్యాలకు గురయ్యే అవకాశం ఎక్కువ ఉందని, స్కావెంజర్స్ రెగ్యులర్‌గా వచ్చి శుభ్రం చేసే విధంగా వార్డెన్లు వ్యవహరించాలన్నారు. చలికాలం కనుక ప్రభుత్వ హాస్టల్‌లో గీజర్ ఏర్పాటు చేయాలని, ఎస్సీ సంక్షేమ హాస్టల్స్‌లో ఏర్పాటు చేసిన విధంగా బీసీ, ఎస్టీ హాస్టల్ విద్యార్థులకు ఏర్పాటు చేయాలని కోరారు. వేడినీటిని విద్యార్థులకు ఏర్పాటు చేయాలని, మెనూ పాటించని వార్డెన్‌లపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సంక్షేమ హాస్టల్‌లో నాణ్యత లేని ఆహారం అందిస్తూ తక్కువ ధరలకు వచ్చే కూరగాయలు పెడుతున్నారని, వారిపై ఉన్నతాధికారులు హాస్టళ్లను సందర్శించి వారిపై చర్యలు తీసుకోవాలని, పెరిగిన మెస్, కాస్మోటిక్ చార్జీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర ఉపాధ్యక్షుడు ఈషక్, నాయకులు రాకేష్, గిరి చరణు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
9
పెద్దపల్లి
శుక్రవారం నవంబర్ 17, 2023 www.navatelangana.com

బీసీలు ఐక్యమై పుట్టమధును గెలిపించాలి

బీసీలదే రాజ్యం కావాలంటే బీసీ బిడ్డ అసెంబ్లీలో ఉండాలి



మాట్లాడుతున్న బహుజనసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసుకే యాదవ్

నవతెలంగాణ-మంథని
బీసీలంతా ఐక్యంగా ఉండి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బహుజన బిడ్డ జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌ను మంథని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని, బీసీలదే రాజ్యం కావాలంటే బీసీ బిడ్డ అసెంబ్లీలో ఉండాలని బహుజనసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు కే యాదవ్, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటపల్లి సమ్మయ్య, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ అన్నారు. గురువారం మంథని పట్టణం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా బీసీలు అణిచివేతకు గురవుతున్నారని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జడ్పీ చైర్మన్ పుట్ట మధును అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత బీసీలందరిపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం స్టేట్ జనరల్ సెక్రటరీ పెద్దపల్లి మధూకర్, నియోజకవర్గం అధ్యక్షుడు ఆకుల ప్రకాష్, సంఘం ప్రచార కార్యదర్శి సతీష్,మంథని మండల శాఖ అధ్యక్షుడు తిరుపతి యాదవ్, ఎస్సీ సంఘం నాయకులు కాసిపేట చంద్రశేఖర్,బహుజన సేన నాయకులు ప్రసాద్ గౌడ్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో 6 గ్యారంటీలపై కాంగ్రెస్ నాయకులు గురువారం ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీ కార్డులను ప్రజలకు వివరించారు. తెలంగాణ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి, రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వంద రోజుల్లో గ్యారంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలు అన్ని అమలు చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో అడవి శ్రీరాంపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైస్ మిల్లును సందర్శించిన విద్యార్థులు



నవతెలంగాణ-సుల్తానాబాద్
సుల్తానాబాద్ పట్టణంలోని వివేకానంద పాఠశాల విద్యార్థులు గురువారం పట్టణంలోని పూసాల శివారులోనున్న లక్ష్మీ నరసింహ రైస్ మిల్లును సందర్శించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లులో నూకల నుంచి బియ్యం వరకు తయారు చేసే విధానాన్ని రైస్‌మిల్లు ఆపరేటర్లు విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల వెంట కరస్పాండెంట్,పాఠశాల ప్రిన్సిపాల్, టీచర్స్ పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒక్కటే

కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంటరీ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-మంథని
తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒకటేనని కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంటరీ మీడియా కోఆర్డినేటర్ కలువల శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మద్యం కుంభకోణం లో కవితని ఇప్పటివరకు అరెస్ట్ చేయలేకపోవడంతో ప్రజల్లో బీజేపీ, బీఆర్ఎస్‌లపై అనుమానాలు ఉన్నాయని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆరు గ్యారంటీ పథకాలను చూసి అన్ని పార్టీలో భయం మొదలైందన్నారు. తొమ్మిది సంవత్సరాల కేసీఆర్ పాలనలో ఒక ఇల్లు నిర్మించింది లేదన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మంథని రాకేష్, చేతి ధర్మయ్య, సంపత్ రెడ్డి కుమార్, ఆరెల్లి శ్రీధర్,సన్నిలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్‌లో సత్తాచాటిన ఐపీఎస్ విద్యార్థులు


టెన్నిస్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

నవ తెలంగాణ-సుల్తానాబాద్
13నుంచి 16 వరకు సికింద్రాబాద్‌లో జరిగిన 10వ తెలంగాణ రాష్ట్రస్థాయి టెబుల్ టెన్నిస్ అసోసియేషన్ క్రీడల్లో పెద్దపల్లి నుంచి ప్రాతినిధ్యం వహించిన సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఉమెన్స్ విభాగంలో సీహెచ్ ఖుషీ ప్రియదర్శిని, పునీత, సంధ్య అత్యుత్తమ కనబర్చి రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపాల్ కృష్ణప్రియ అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో ఆసక్తి కనబరిచి మంచి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్,శివ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాల చిన్నారులకు పాకెట్ మనీ


పాకెట్ మనీ అందజేస్తున్న నిర్వాహకులు

నవతెలంగాణ-గోదావరిఖని:
గోదావరిఖని ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మల్లావర్జుల వంశీ తన జన్మదినం సందర్భంగా వంశీ సతీమణి కరుణ, కుమారుడు శివ గణపతి, కూతురు స్మరణ జ్యోతి గాంధీ ఫౌండేషన్ నిర్వహణలో గోదావరిఖని లెనిన్ నగర్‌లోని అంగన్‌వాడీ బడిలో నిరుపేద కుటుంబాలకు చెందిన చిన్నారులకు గురువారం పాకెట్‌మనీ అందజేశారు. ఫౌండేషన్ కార్యనిర్వాహకుడు దయానంద్ గాంధీ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ ఇజ్జగిరి శ్యామ్, కొండాల్ రెడ్డి, నామిండ్ల శ్రీనివాస్, చాతబోయిన శ్రీనివాస్, ముల్కల ప్రసాద్, రమేష్, అంగన్ వాడీ టీచర్ల సంఘ బాధ్యులు స్వర్ణలత, తిరుమల, భాగ్యలక్ష్మి తదితరులున్నారు. అదేవిధంగా కేకే క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్, అక్షర గ్రూప్ చైర్మన్ కోట కుమార్ టీమ్ శ్యాం యాదవ్, అతని మిత్ర బందం జ్యోతి గాంధీ ఫౌండేషన్ నిర్వహణలో గోదావరిఖని విద్యానగర్ అంగన్ వాడీ కేంద్రంలోని చిన్నారులకు పాకెట్ మనీ అందించారు.

డిసెంబర్ 4న ఛలో ఢిల్లీని జయప్రదం చేయండి

కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి తిప్పరపు సురేష్



మాట్లాడుతున్న తిప్పరపు సురేష్

నవతెలంగాణ- పెద్దపల్లి
దేశ వ్యాప్తంగా దళితుల హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని ఎన్నికల్లో ఓడించాలని కేవీపీఎస్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి తిప్పారపు సురేష్ పిలుపునిచ్చారు. పెద్దపల్లిలోని శాంతినగర్‌లో చలో ఢిల్లీ రౌండ్ టేబుల్ సమావేశం ఉద్దేశించి మాట్లాడారు. అట్టడుగు వర్గాలైన దళితులకు రాజ్యాంగ హక్కులను కాలరాసే విధానాలు బీజేపీ పాలనలో కొనసాగుతున్నాయని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా దళితుల్లో చైతన్యం కల్పించడం కోసం ప్రజా సంఘాలు సామాజికి సంఘాల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించి డిసెంబర్ 4న ఛలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కళ్లేపల్లి అశోక్. దళిత హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు పెరక సతీష్ కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మోదుంపల్లి శ్రావణ్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీపెల్లి రవీందర్ పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం

నవతెలంగాణ -సుల్తానాబాద్



సుల్తానాబాద్ మున్సిపాలిటీ 8వ వార్డులో వనపర్తి గోవిందమ్మ ఇంట్లో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరగడంతో విషయం తెలుసుకున్న వార్డు కౌన్సిలర్ చింతల సునీత రాజు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఇంట్లో ఉన్న నిత్యావ సర సరుకులు బట్టలు ఇంటి పట్టా కాలిపోవడం జరిగిందని సుమారు యాభైవేల వరకు జరిగిందన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి గ్యారంటీ

నవతెలంగాణ- సుల్తానాబాద్ రూరల్



కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం గ్యారంటీ అని కాంగ్రెస్ పార్టీ మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు పన్నాల రాములు అన్నారు. సుల్తానాబాద్ మండలంలోని కందునూరు పల్లి గ్రామంలో పెద్దపెల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయ రమణారావుకు మద్దతుగా ప్రచారాన్ని నిర్వహించారు.

విద్యార్థులకు బహుమతుల ప్రధానం


బహుమతులు ప్రదానం చేస్తున్న క్వాలిటీ కోఆర్డినేటర్

నవతెలంగాణ-ముత్తారం:
జాతీయ ప్రకతి వైద్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు మానవ జీవన విధానంలో ప్రకతి పాత్ర అను అంశంపై తెలుగు భాషలో ఉపన్యాస పోటీలు ఎమ్మార్సీ పెద్దపల్లిలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న క్వాలిటీ కోఆర్డినేటర్ పియం.షేక్ మాట్లాడుతూ ప్రకృతిని పరిరక్షించుకోవాలనే స్పృహ బాల్యంలోనే పిల్లలకు అవగాహన పరచడానికి, ప్రకృతి విధ్వంసం వలన ప్రాణులకు తీవ్ర నష్టం కలుగుతుందనే పరిస్థితిని అర్థం చేయించడానికి ఈ ఉపన్యాస పోటీలు దోహదపడతాయని అన్నారు. ఈసందర్భంగా విజేతలుగా నిలిచిన పి.సింధుజ కేజీవీబీ రామగిరి, ఎండీ అంజమ్ సుల్తానా జడ్పీహెచ్ఎస్ కమాన్‌పూర్, బి.ఆదిత్య తేజ జడ్పీహెచ్ఎస్ బాయ్స్ మంథనిలకు బహుమతులు ప్రధానం చేశారు. జిల్లాస్థాయి పోటీలలో ప్రథమ బహుమతి పొందిన విద్యార్థి పి.సింధుజను నవంబరు 18వ తేదీన జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పెద్దపల్లి జిల్లా తరుపున పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా సోషల్ ఫోరం అధ్యక్షుడు మార రమేష్, ప్రధాన కార్యదర్శి గడ్డం రాజనర్సు, ముఖ్య అతిథులుగా పాల్గొన్న పెద్దపల్లి మండల విద్యాధికారి పి. సురేంద్ర కుమార్, ఎంఎన్‌వో ఆగయ్య, పెద్దపెల్లి జిల్లాలోని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు కేడియం శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, వాణిశ్రీ,లింగం శ్రీనివాస్, కేఎస్ఎన్ మూర్తి, గంగారెడ్డి, వనపర్తి అంజయ్య, పట్టెం వెంకటేష్, మూల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.